# పాపులు - శిక్షలు - జన్మలు

గరుడ పురాణంలో విష్ణుమూర్తి గరుత్మంతుడికి చెప్పిన ఈ క్రింది విషయాలు "పాపులు - వారికి తగిన శిక్షలు, వారి వారి పాపాలకు తరువాత యేయే జన్మలు ఎత్తుతారో" ఇక్కడ కూర్పు చేయుట మయినది.

తప్పులు ఏవన్నా ఉంటే సరిదిద్దమని కోరుతూ, మీకు తెలిసినవి, ఇక్కడ లేనివి తెలియచేయమని విన్నపము

- అబద్ధ సాక్ష్యం చెప్పేవాడు - మూగవాడిగా పుడతాడు
- అబద్ధము చెప్పువాడు - నత్తివాడిగా పుడతాడు
- అబద్ధములు విని ఒప్పుకున్నవాడు - చెవిటివాడై పుడతాడు
- అన్నము దొంగిలించినవాడు - ఎలుకగా పుడతాడు
- ఆశాభంగం చేసేవాడు - చక్రవాక పక్షిగా పుడతాడు
- బంగారం హరించేవాడు - పిప్పిగోళ్ళతో బాధపడతాడు
- బాటసారులను దోచుకునేవాడు - కటికవాడి ఇంట మేకగా పుడతాడు
- భర్తని విడిచి పరపురుషుని కోరుకున్న ఆడది - బల్లిగా పుడుతుంది
- బ్రహ్మహత్య చేసినవాడు - గాడిద, లొట్టిపిట్ట, దున్నపోతు జన్మలు ఎత్తుతాడు
- బ్రహ్మహత్య చేయటానికి సహకరించినవాడు - చండాలుడై పుట్టి క్షయ రోగంతోబాధపడతాడు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- బ్రాహ్మలను కాలితో తన్నువాడు - కుంటివాడుగా పుడతాడు
- చెప్పులు, గడ్డి, దూడి దొంగిలించేవాడు - మేకగా పుడతాడు
- ధాన్యము దొంగిలించువాడు - మిడతగా పుడతాడు
- గర్భపాతములు చేసినవాడు - భిల్లుడై పుట్టి ఎప్పుడూ భయంకరమయిన వ్యాధులతో పీడించబడతాడు
- గర్వంతో కూడినవాడై గురువును అవమానించువాడు - అపస్మారక రోగంతో బాధపడతాడు
- గోహత్య చేసినవాడు - చండాలులలో మరుగుజ్జుగా పుడతాడు
- గోవులను కాలితో తన్నువాడు - కుంటివాడుగా పుడతాడు
- గురు భార్యతో కూడిన వాడు - భంకర చర్మ వ్యాధితో బాధపడతాడు
- గురువును ధిక్కరించి అవమానించువాడు - బ్రహ్మరాక్షసుడై పుడతాడు
- ఇళ్ళు తగలపెట్టేవాడు - వికారమయిన శిరస్సుకలవాడిగా పుడతాడు
- కల్లు తాగువాడు - నల్లటి దంతాలతో పుడతాడు
- లోహములు అపహరించినవాడు - పరమ దరిద్రుడిగా పుడతాడు
- మాంసము భుజించువాడు - కుష్ఠ రోగిగా పుడతాడు
- మిత్రద్రోహి - గద్దగా పుడతాడు
- మోసము చేయువాడు - గుడ్లగూబగా పుడతాడు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- నీళ్ళు దొంగిలించువాడు - చాతక పక్షిగా పుడతాడు
- నిరంకుశ స్వభావము కలవాడు - ఒంటరి ఏనుగుగా పుడతాడు
- పరిమళ ద్రవ్యములు దొంగిలించువాడు - చుంచుగా పుడతాడు
- ఫల పుష్పాలు దొంగిలించువాడు - కోతిగా పుడతాడు
- ప్రతిదినం కలహించు స్త్రీ - జలగగా పుడుతుంది
- పుస్తకములు దొంగిలించువాడు - పుట్టుగుడ్డి వాడిగా పుడతాడు
- సాధువేషం వేసి లోన దుష్ట స్వభావం కలవాడు - కొంగగా పుడతాడు
- శ్రాద్ధమున మలిన పదార్థాలు పెట్టేవాడు - చిత్రకుష్ఠు అనే వ్యాధితో బాధపడతాడు
- స్త్రీ హత్య చేసినవాడు - చండాలుడై పుట్టి కుష్ఠు రోగం అనుభవిస్తాడు
- స్త్రీలతో అక్రమ సంబంధం కలవాడు - నపుంసకుడై పుడతాడు
- తేనెను దొంగిలించువాడు - దోమగా పుడతాడు
- తినరాని తిండి తినేవాడు - మహోదరజాడ్యంతో బాధపడతాడు
- ఉప్పు దొంగిలించువాడు - చీమగా పుడతాడు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- వేదశాస్త్రాలను దూషించువాడు - పాండురోగిగా పుడతాడు
- విషమిచ్చువాడు - పిచ్చివాడిగా పుడతాడు
- విషమును అపహరించువాడు - తేలుగా పుడతాడు

ఇలా ఇంకా ఎన్నెన్నో ఉన్నాయి. ప్రస్తుతానికి ఈ కొన్నిటితో సరిపెడుతున్నాను.

Keywords: garutmantuDu, garuDa purANamu, garuDa purANam, vishNu mUrthy, pApulu, sikshalu, janmalu, punarjanma, pApamu cEyuvADu



PDF created with pdfFactory trial version www.pdffactory.com